# మనం మెదక్
సంగారెడ్డి సిద్దిపేట



ఆదివారం | 3 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8


## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిది

18 ఏండ్లు నిండిన వారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్

7 లో




# దొంగనా...? దొరనా...?

- బంగారంతో పట్టుబడ్డ ఈవో సార శ్రీనివాస్
- 1.9 కిలోల బంగారం, 72.3 కిలోల వెండి
- రాత్రికి రాత్రి బంగారం ఇంటికి తరలింపు
- మీడియాకు చిక్కిన ఈఓ సార శ్రీనివాస్
- అడిగితే అన్నీ నేనే అని మీడియాపై దురుసు ప్రవర్తన
- ఈఓ తీరుపై సర్వత్రా విమర్శలు
- సస్పెండ్ చేయాలని పాలకవర్గం డిమాండ్

పాపన్నపేట, సెప్టెంబర్ 02, మనం న్యూస్: తెలంగాణలోనే ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల దేవస్థానం రోజురోజుకూ దోపిడీకి గురవుతున్నది. గతంలో వెండి తొడుగు, హుండీ డబ్బులు మొదలుకొని బంగారం దొంగిలింపు దాకా... ఎన్నో దోపిడీలకు అడ్డాగా మారింది. అడిగే నాథుడు లేడనే ధైర్యంతో కొందరైతే విధులు నిర్వర్తిస్తూనే ఎలాగైనా హుండీ ఆదాయం కొట్టేయాలని, మరికొందరు ఈ తరహా అఫీషియల్ దోపిడీకి తెరలేపారు. గత శుక్రవారం రాత్రి జరిగిన సంఘటన నేపథ్యంలో ఆలయ ఈఓ వ్యవహార శైలి వివాదాస్పదంగా మారింది. పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నాడని సర్వత్రా ఆరోపణలు ఉన్నాయి. అత్యంత ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఒక్క ఆలయ హుండీ ఆదాయమే సంవత్సరానికి సుమారు

మిగతా 2లో..







## నడుస్తూ చెత్త ఏరుదాం

7 లో

నిరంతరంగా కొనసాగుతున్న వార్డుల పర్యటన

గాడిచెర్లపల్లిలో చెత్త ఏరిన పాలకవర్గం



### శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై

# అవగాహన తప్పనిసరి

పోలీస్ సిబ్బంది పరిశోధన నైపుణ్యాలు అప్‌గ్రేడ్ చేసుకోవాలి

డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అంజనీ కుమార్



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 02, మనం న్యూస్: సాంకేతిక వినియోగం పెరిగిన ప్రస్తుత తరుణంలో సైబర్ నేరాల అదుపు, సైబర్ సమస్యల పరిష్కారానికి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పట్ల పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని డిజిపి అంజనీ కుమార్ అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవింద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమీషనర్‌లతో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ నిరంతర ప్రక్రియ అని, అధికారులు పూర్తి నిఘా ఉంచుతూ ఎప్పటికప్పుడూ ఎదురయ్యే కొత్త సమస్యలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. టిఎస్ సిఎస్‌బికి డిప్యూట్ చేయబడిన కొత్త సిబ్బంది సిబ్బంది తప్పనిసరిగా శిక్షణ పొందాలన్నారు. ఈ శిక్షణతో అభివృద్ధి చెందుతున్న సైబర్ క్రైమ్‌లను సులభంగా ఎదురోకగలరన్నారు. సిబ్బంది పరిశోధన నైపుణ్యాలను ఎప్పటికపుపడు అప్‌గ్రేడ్ చేసుకోవాలని, దీనికి టిఎస్‌సిఎస్‌బి మద్ధతు ఉంటుందన్నారు. పిటి

మిగతా 2లో..

## శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై

# అవగాహన తప్పనిసరి



మొదటి పేజీ తరువాయి..

వారెంట్ అమలు కోసం రాష్ట్రంలోని అన్ని యూనిట్లతో లింక్‌లను విశ్లేషించి సమాచారాన్ని పంచుకున్న తర్వాత క్రైమ్ లింక్‌లను ఏర్పరుస్తుందన్నారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయంగా పని చేస్తూ వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, సిద్ధిపేట, రామగుండం, ఖమ్మంలలో సైబర్ క్రైమ్, జిల్లా సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెల్‌లు స్థాపించబడ్డాయన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమీషనర్ శ్వేత, అడిషనల్ డిసిపి శాంతి భద్రతలు ఎస్. మల్లారెడ్డి, సైబర్ సెల్ డిఎస్పీ శ్రీనివాస్, సైబర్ సెల్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

### సర్పంచ్ కేత కనకరాజు



దౌల్తాబాద్, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని సర్పంచ్ కేత కనకరాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు, సామూహిక నట్టల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ తమ పశువులకు రోగాలు రాకుండా ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజు, నర్సింలు, ప్రవీణ్ పాల్గొన్నారు.

# దొంగనా..? దొరనా..?

మొదటి పేజీ తరువాయి..

నాలుగు కోట్ల పై చిలుకే ఉంటుంది. దీంతో పాటు భక్తులు ముడుపుల రూపంలో వెండి, బంగారు ఆభరణాలను మొక్కుల రూపంలో హుండీలో వేస్తుంటారు. హుండీ లెక్కింపు డబ్బులను సంబంధిత బ్యాంకులో జమ చేయగా, ఆభరణాల రూపంలో వచ్చే వెండి, బంగారు ఆభరణాలను కరిగించి బ్యాంకులో భద్రపరుస్తుంటారు. ఇదంతా బాగానే ఉన్నా ఈనెల 1వ తేదీన ఈఓ శ్రీనివాస్ వ్యవహరించిన తీరు తీవ్ర దుమారం లేపింది. అమ్మవారికి కానుకల రూపంలో వచ్చిన వెండి, బంగారు వస్తువులను కరిగించిన తర్వాత హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్ నుండి మెదక్ పట్టణానికి ఆలయ ఈఓ తీసుకువచ్చాడు. అయితే నిబంధనల ప్రకారం బంగారం, వెండి ఆభరణాలు తీసుకువచ్చేటప్పుడు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలి. అంతేకాకుండా ఆ వస్తువులను తీసుకువచ్చేటప్పుడు దేవాదాయ శాఖ ఆర్‌జేడికి సమాచారం ఇవ్వాలి. ఆ వస్తువులను తీసుకువచ్చే సమయానికి బ్యాంకు తెరిచి ఉండేలా సమమం చూసుకోవాలి. సంబంధిత పాలకవర్గం ఆ వస్తువులు ఎప్పుడు పెట్టారు? ఎంత పెట్టారు? ఏ రోజు తీసుకువస్తున్నారు? అనే అంశాలు నోట్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. అయితే ఆలయ ఈఓ సార శ్రీనివాస్ అత్యుత్సాహం ప్రదర్శించి దేవాదాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వకుండా ఎలాంటి పోలీస్ బందోబస్తు లేకుండా ఆలయ ఛైర్మన్‌కుగానీ, పాలకవర్గ సభ్యులకు గాని ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బంగారు, వెండి ఆభరణాలను మెదక్ పట్టణంలోని తన ఇంటి వద్దకు తీసుకురావడం తీవ్ర దుమారం లేపింది. దీంతోపాటు రాత్రి బ్యాంకు మూసివేసిన తర్వాత వాటిని తీసుకువచ్చి తమ ఇంట్లో దాచిపెట్టడం వివాదానికి తెరలేపింది. బంగారు వెండి ఆభరణాలను ఆలయ ఈఓ రాత్రికి ఇంటికి తీసుకువెళ్లిన విషయం ఆ నోట ఈ నోట బయటకు పొక్కి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ విషయమై పాలకవర్గ సభ్యులు దేవాదాయ శాఖ అధికారులకు శనివారం ఉదయం ఫిర్యాదు చేశారు. దీంతో దేవాదాయ శాఖ ఆర్‌జేడి రామకృష్ణారావు మెదక్ పట్టణానికి చేరుకొని విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ వ్యవహరించిన తీరు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ విషయమై తమ ఉన్నత అధికారికి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. హైదరాబాద్ నుండి తీసుకువచ్చిన వెండి 72 కిలోల 380 గారములు, 1 కిలో 900 గ్రాముల బంగారం ఉన్నట్లు సంబంధిత అధికారులు ఛైర్మన్ బాలా గౌడ్, పాలకవర్గ సభ్యులు వెల్లడించారు. సుమారు రెండు కోట్ల పై చిలుకు విలువైన ఆభరణాలను నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి సెక్యూరిటీ లేకుండా తమ ఇంట్లో పెట్టుకోవడం ఏంటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆలయ ఛైర్మన్ బాలాగౌడ్ మాట్లాడుతూ భక్తులకు సంబంధించిన విషయంలో ఈఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ఈఓను వెంటనే సస్పెండ్ చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఏదేమైనా ఇదే ఈఓ సార శ్రీనివాస్‌పై గతంలోనూ అనేక ఆరోపణలున్నాయి. కరోనా సమయంలో హుండీ ఏర్పాటు, పాలక మండలిని విస్మరించివ తన ఆజమాయిషీ చూపిస్తారని ఆరోపణలు ఉన్నాయి. మండల ప్రజలు సైతం ఈఓ ఆలయ అభివృద్ధికి ఆటంకంగా మారాడని ఆరోపించిన సందర్భాలు కోకొల్లలు.

**-ఆలయ ఈఓ సార శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలి**

**-ఏడుపాయల కమాన్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో**

**ఎమ్మెల్యే, పాలకమండలి రాజీనామాలకు డిమాండ్**

ఏడుపాయల దేవస్థానం ఆలయ ఈఓను తక్షణమే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని ఏడుపాయల కమాన్ వద్ద రాస్తారోకో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఏడుపాయల దేవస్థానంపై ఎమ్మెల్యే భర్త పెత్తనం ఏంటని ప్రశ్నించారు. ఏడుపాయల అభివృద్ధిని ఎమ్మెల్యే, ఎమ్మెల్యే భర్త అడ్డుకుంటున్నారని, ఏడుపాయల దేవస్థానాన్ని దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. పాలక మండలిని డమ్మీలు చేస్తూ ఎమ్మెల్యే భర్త పెత్తనం చలాయిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ జోనల్ వ్యవస్థ ప్రకారం ఏ గ్రేడ్ ఆఫీసర్ ఉండాల్సిన స్థానంలో ఈయన ఉండడమేంటని ప్రశ్నించారు. గత కొనిన రోజుల క్రితం ఏ గ్రేడ్ ఈఓగా బాధ్యతలు తీసుకున్న రవికుమార్‌ను వెనక్కి పంపించి వాళ్లకు అనుకూలంగా ఉన్న సార శ్రీనివాస్‌ను తిరిగి తెచ్చుకున్నారని, ఏడుపాయల దేవస్థానం ఆదాయాన్ని దండుకోవడానికే ఈ పని చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డమ్మీ పాత్ర పోషిస్తున్న పాలకమండలిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బంగారం తరలింపునకు నైతిక బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి, పాలక మండలి ఛైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, డైరెక్టర్లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ధర్నా స్థలానికి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు సాయిరెడ్డి కాంగ్రెస్ నాయకులతో వాగ్వాదానికి దిగగా ఆగ్రహించిన కాంగ్రెస్ నాయకులు సాయిరెడ్డిపై విరుచుకుపడ్డారు. దీంతో సాయిరెడ్డి నిష్క్రమించగా ధర్నా యథావిధిగా కొనసాగించారు. ధర్నా స్థలానికి పోలీసులు చేరుకొని కాంగ్రెస్ నాయకులకు నచ్చజెప్పి రాస్తారోకో విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, మెదక్ నియోజకవర్గం అధ్యక్షులు రమేష్ గౌడ్, ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, నాయకులు శ్రీకాంతప్ప, నాయకులు నితలాక్షప్ప, ప్రేమ్ రాథోడ్, శ్రీకాంత్‌రెడ్డి, విఠల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యానికి మేలు చేసే డ్రాగన్ ఫ్రూట్

**-ఆరు నెలల్లోపే పంట దిగుబడి**

**-సంతోషం వ్యక్తం చేస్తున్న రైతు కూచంగారి రాజయ్య**

మిరుదొడ్డి, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః ఆరోగ్యానికి అన్ని రకాలుగా మేలు చేసే పండు ఏదైనా ఉందంటే అది డ్రాగన్ ఫ్రూటే అని, అలాంటి ఫ్రూట్‌ను ఆర్గానిక్ డ్రిప్ సహాయంతో రెండు ఎకరాలలో సాగు చేసి ఆరు






నెలల్లో క్రాప్ తీయడం జరిగింది. సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన కూచంగారి రాజయ్య తనకున్న ఐదెకరాల భూమిలో రెండెకరాలు ఏదైనా కొత్త రకమైన పంట వేయాలనే సంకల్పంతో ఆ రైతు డ్రాగన్ ఫ్రూట్స్ మొక్కలు నాటారు. రెండెకరాల భూమిని చదును చేసి సుమారు రూ. 19 లక్షలతో తనదైన శైలిలో డ్రాగన్ ఫ్రూట్స్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రైతు రాజయ్య మాట్లాడుతూ డ్రాగన్ ఫ్రూట్స్



మొక్కలు ఆంధ్రా నుండి తీసుకురావడం జరిగిందని, ఇచ్చిన రైతు కూడా ఆరు నెలల్లో క్రాప్ తీయలేదన్నారు. కానీ మొక్కలు నాటిన ఆరు నెలల్లోపే క్రాప్ తీసామన్నారు. ప్రభుత్వం తమలాంటి రైతులకు సబ్సిడీపై రుణాలిస్తే మరింత ప్రోత్సాహంతో నూతన పంటలు వేసేందుకు ముందుకొస్తామన్నారు. డ్రాగన్ ఫ్రూట్స్ రక్తకణాలు పెరిగేందుకు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ప్రభుత్వం ముందుకు వచ్చి తనకు సబ్సిడీ ద్వారా గానీ, రుణాలు గానీ అందిస్తే మరిన్ని అద్భుతమైన పండ్ల తోటలను పండించడం జరుగుతుందని తెలిపారు.

## ముత్యంరెడ్డి హయాంలోనే

# దుబ్బాక అభివృద్ధి



తొగుట, సెప్టెంబర్ 02, మనం న్యూస్‌: మాజీమంత్రి దివంగత చెరుకు ముత్యంరెడ్డి హయాంలోనే దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి బాటలు పడ్డాయని, నేడు తెలంగాణ సాధించుకున్న తర్వాత నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో గల స్మృతి వనంలో ఆయన ముత్యంరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ముత్యంరెడ్డి ఎనలేని కృషి చేశారని, ఉమ్మడి రాష్ట్రంలో దుబ్బాక (దొమ్మాట) నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందని, రాష్ట్ర ఏర్పాటు తర్వాత నియోజకవర్గ అభివృద్ధి అట్టడుగు స్థానంలో నిలిచిందని ఆరోపించారు. ఇక్కడి నుండి రెండుసార్లు ఎంపిగా గెలిచిన కొత్త ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గానికి ఏం ఒరగబెట్టారో తెలపాలన్నారు. ఎనిమిదేళ్లుగా అసంపూర్తిగా ఉన్న అల్వాల బ్రిడ్జి నిర్మాణం చేయడం బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల కాలేదని, అకాల వర్షాలకు రైతుల పంటలు దెబ్బతింటే నాలుగు నెలలు గడిచినా పంట నష్టపరిహారాన్ని ఇవ్వడం చేతకాలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని లబ్ధిదారులను మోసం చేయడమే కాకుండా ఎన్నికలను దృష్టిలో ఉంచుకొనే గృహలక్ష్మి పథకం పేరు చెప్పి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేస్తానని నాలుగేళ్లుగా కాలయాపన చేసి రైతులకు వడ్డీ భారం మోపడమే కాకుండా ఆ వడ్డీలకు బ్యాంకులకు అందించకపోవడం వల్ల రైతులకు భారంగా మారిందన్నారు. రైతులకు

**తుక్కాపూర్ స్మృతివనంలో ముత్యంరెడ్డి 4వ వర్ధంతి**

**ముత్యంరెడ్డి ఆశయాలను కొనసాగిస్తా**

**ఆదరిస్తే దుబ్బాను అభివృద్ధి పథంలో నడిపిస్తా**

**కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి**

ఉచిత ఎరువులు ఇస్తానని చెప్పిన హామీ అటకెక్కిందని, రైతులు అన్ని విధాలా మోసం చేసిన ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గత ఉప ఎన్నికల్లో బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి గెలిచిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నికల హామీలను ఎందుకు అమలు చేయడం లేదో ప్రశ్నించాలని ప్రజలను కోరారు. ఇంట్లో ఇద్దరికి రూ. 4 వేల పెన్షన్ అందిస్తామని, పంటల మద్ధతు ధరలు పెంచుతామని, ఎస్‌టి, ఎస్సీ మైనార్టీ డిక్లరేషన్‌ల ద్వారా వారికి అన్ని రకాలుగా పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు విజయ్, మండల అధ్యక్షులు లింగాల కృష్ణ, ఎస్ఎస్‌యుఐ రాష్ట్ర సెక్రటరీ రాచకొండ ప్రశాంత్, బూస నిరంజన్‌రెడ్డి, ఎన్నం భూపాల్‌రెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చెరుకు విజయ్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతో రోగనిరోధక శక్తి పెంపు



కొండపాక, సెప్టెంబర్ 02, మనం న్యూస్‌: విద్యార్థులు చిన్నప్పటి నుంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, దాంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డా. శ్రీధర్ విద్యార్థులకు సూచించారు. కొండపాక పిహెచ్‌సి ఆవరణలో శనివారం పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యవంతంగా ఉండడం కోసం పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. రోగ నిరోధక శక్తి తగ్గితే తరుచూ అనారోగ్యానికి గురవుతారన్నారు. యాంటీ బయాటిక్ మందులు అతిగా వాడకూడదన్నారు. పొగ తాగడం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ మక్బుల్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా వైస్‌ఎంపిపి శ్రీకాంత్‌రెడ్డి



తొగుట, సెప్టెంబర్ 02, మనం న్యూస్‌: నిరుపేదలను ఆపత్కాలంలో ఆదుకుంటూ వారికి ఎల్లప్పుడూ అండగా తొగుట వైస్ ఎంపిపి బాసిరెడ్డిగారి శ్రీకాంత్‌రెడ్డి ఉంటున్నారని కాన్గల్ గ్రామ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కుర్మ మురళి తెలిపారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన కుర్మ కర్రోల్ల ఎల్లవ్వ కుటుంబాన్ని శనివారం బాసిరెడ్డిగారి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటున్న శ్రీకాంత్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాన్గల్ గ్రామ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కుర్మ మురళి, మండల యువజన నాయకులు బొమ్మడ కర్ణాకర్, స్వామి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సంక్షేమ పథకాలే నేటికీ అమలు

**వైఎస్ఆర్‌ను కోల్పోవడం చాలా బాధాకరం**

**కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం, అత్తు ఇమామ్**



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 02, మనం న్యూస్‌: దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రాష్ట్రంలో ఇప్పటికీ అమలవుతున్నాయని సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదని పిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, సిద్దిపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్‌లు అన్నారు. సిద్దిపేటలో శనివారం వారు మాట్లాడుతూ ప్రజల మద్ధతుతో రెండుసార్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అలాంటి గొప్ప నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి బాధాకరమన్నారు. వైఎస్ఆర్ చేసిన సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. ఆయన అందరి హృదయాల్లో నిలిచిపోయారన్నారు. వైఎస్ఆర్ కలలుగన్న ఆశయాలను అందించేందుకు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తప్పెట శంకర్, గ్యాదరి మధు, గయసుద్దీన్, సుంచు రమేష్, రాషద్, రఘుపతి, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైన ఆధ్యా స్కూల్ విద్యార్థులు

**అభినందించిన ఆధ్యా స్కూల్ ఛైర్‌పర్సన్ మాధవిలతా రెడ్డి**







సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 02, మనం న్యూస్‌: పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆధ్యపాఠశాల ఛైర్‌పర్సన్ మాధవిలతా రెడ్డి అన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైన ఇద్దరు విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ మొహమ్మద్ అమీర్‌తో కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ మాధవిలతారెడ్డి మాట్లాడుతూ ఆగస్టు నెలలో తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల ద్వారా ప్రవేశ పరీక్షలు నిర్వహించి శనివారం విడుదల చేసిన ఫలితాల్లో ఆధ్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి 4, 5వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు అడ్మిషన్‌లకు సంబంధించి 240 సీట్లకు గాను సుమారు 1200 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించగా తమ పాఠశాల నుండి 4వ తరగతి చదువుతున్న ఆర్. లోకేష్‌రెడ్డి, 5వ తరగతి చదువుతున్న వినయ్‌లు హకీంపేటలోని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలకు ఎంపికైనట్లు తెలిపారు. భవిష్యత్తులో వారు ఉత్తమ క్రీడాకారులుగా ప్రతిభ చూపాలని రాష్ట్రంతోపాటు దేశాన్ని గర్వించేలా చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన పిఈటి ప్రభాకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి ప్రభాకర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపి, బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

తొగుట, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః బీజేపి బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తుక్కాపూర్ గ్రామ బీజేపి బూత్ అధ్యక్షులు చిక్కుడు కరుణాకర్ ముదిరాజ్, కాన్గల్ గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శాతాని రాజులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో





దివంగత మాజీ మంత్రి చెరుకు ముతయంరెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తప్ప గత తొమ్మిదేళ్లలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగక దుబ్బాక నియోజకవర్గం వెనుకబడిపోయిందని వాపోయారు. వచ్చే ఎన్నికల్లో చెరుకు శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడం కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అక్కం స్వామి, జిల్లా నాయకులు గాంధారి నరేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లింగాల కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, మండల యూత్ ప్రెసిడెంట్ ముడికె స్వామి, మాజీ ఎంపిటిసి పిట్ల సత్తయ్య, తుక్కాపూర్, కాన్గల్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బరెంకల స్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నిస్తేనే పని చేస్తారా?

**మండల వ్యాప్తంగా పదేపదే కరెంటు సమస్యలు**

**విద్యుత్ అధికారుల తీరుపై ఎంపిపి చందనరెడ్డి ఆగ్రహం**



పాపన్నపేట, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః విద్యుత్ అధికారుల పనితీరుపై పాపన్నపేట ఎంపిపి చందన ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో విద్యుత్ అధికారులను ఉద్దేశించి అధికారులు, సిబ్బంది ప్రజలు పశ్నిస్తేనే పని చేస్తారా... అంటూ నామ మాత్రంగా పనులు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. సమావేశంలో పదే పదే కరెంటు సమస్యలు పరిష్కరించలేదని ప్రజాప్రతినిధులు సభలో తెలపడం, మాకు ఇక్కడ కూర్చోవడం ఇబ్బందికరంగా ఉందని వాపోయారు. అదేవిధంగా ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా వైద్యాధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని, మెరుగైన వైద్య సేవలు అందిస్తే ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు ఎందుకు వెళ్లారని అధికారులను ప్రశ్నించారు. సిజేరియన్‌లను ప్రోత్సహించకుం డా సాధారణ ప్రసవాలకు కృషి చేయాలన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని ఆయా గ్రామాల సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి విష్ణువర్ధన్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గౌడ్ పాషా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**దుకాణ సముదాయ భవనంతో**

# రైతులకు ఎంతో మేలు

**-పిఏసిఎస్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య**



మిరుదొడ్డి, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని పిఏసిఎస్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, వైస్ ఛైర్మన్ లింగాల రాజలింగారెడ్డి అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని భూంపల్లిలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో దుకాణ సముదాయాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతలకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు దుకాణ సముదాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రాంరెడ్డి, రవి, రమేష్, నాగులు, సిఈఓ రాజు, నాయకులు లింగం, శ్రీనివాస్, ప్రభాకర్, రంజిత్‌తోపాటు తదితరులు ఉన్నారు.

# నీలం మధుకు పటాన్‌చెరు టికెట్ ఇవ్వాల్సిందే

**భగ్గుమన్న బాలానగర్ మెదక్ జాతీయ రహదారి**

**నిరసనలతో కదం తొక్కిన సబ్బండ వర్గాలు**



గుమ్మడిదల, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః బహుజన వర్గాల నేత నీలం మధు ముదిరాజ్‌కు మద్ధతుగా నిరసనల పర్వం కొనసాగుతుంది. బిఆర్ఎస్ పార్టీ పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్‌కు కేటాయించాలని కోరుతూ సబ్బండ వర్గాల ప్రజలు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి టికెట్లు ఇచ్చే సమయంలో సీఎం కేసీఆర్ మొండి చేయి చూపడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బిసి, సబ్బండ వర్గాలకు నాయకుడు నీలం మధు ముదిరాజ్‌కు బిఆర్ఎస్ టికెట్‌ను విస్మరించడం పట్ల అన్ని వర్గాల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. శనివారం గుమ్మడిదల మండలం అన్నారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి బైఠాయించారు. నీలం మధు ముదిరాజ్‌కు పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్‌ను కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఐదు టికెట్లు ఇవ్వంతోపాటు చట్ట సభల్లో బిసిల ప్రాతినిధ్యం పెంచాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో ముదిరాజ్ సామాజిక వర్గానికి ఎమ్మెల్యే టికెట్ కేటాయింపులో అన్యాయం చేయడం సరికాదన్నారు. చట్ట సభల్లో బిసిల ప్రాతినిధ్యం పెరిగినపుడే సామాజిక న్యాయం జరుగుతుందని వెల్లడించారు. సీఎం కేసీఆర్ పునరాలోచించి టికెట్ మార్చకపోతే నీలం మధు ముదిరాజ్ స్వతంత్ర అభ్యర్థిగా పోట చేయించి గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్లు బిసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



# ముదిరాజ్‌లను గుర్తించకుంటే కేసీఆర్ ప్రభుత్వంపై యుద్ధమే

**-ముదిరాజ్‌లకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలి**

**-రాష్ట్ర మాజీ సైనికుల ఫెడరేషన్ ఛైర్మన్ మాచర్ల బిక్షపతి**



కొమురవెల్లి, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః రాష్ట్రంలో ముదిరాజ్‌లను గుర్తించకుంటే కేసీఆర్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తామని రాష్ట్ర మాజీ సైనికుల ఫెడరేషన్ ఛ:ర్మన్ డా. మాచర్ల బిక్షపతి అన్నారు. శనివారం మండలంలోని కొమురవెల్లి, ఐనాపూర్, తపాస్‌పల్లి, గురువన్నపేట ముదిరాజ్ సంఘాల నాయకులను కలిశారు. ఈ సంద్భంగా తపస్‌పల్లిలో మత్స్యకార్మిక సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారితో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో 62 లక్షల మంది ముదిరాజ్‌లుంటే ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కేటాయించని కేసీఆర్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా తమకు రావాల్సిన సీట్లను తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ముదిరాజ్‌లను ఓట్ల కోసమే వాడుకుంటుందని, ఇప్పటికైనా రాష్ట్రంలో ముదిరాజ్ జనాభా ప్రకారం అసెంబ్లీ సీట్లు కేటాయించకుంటే కేసీఆర్ ప్రభుత్వంపై ముదిరాజ్‌లు యుద్ధ ప్రకటిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఐనాపూర్ మత్స్య సంఘం అధ్యక్షులు పాశం రమేష్, ఉపాధ్యక్షులు మల్లం బాలయ్య, నాయకులు దండు నరసింహులు, తేలు బాలయ్య, ఉల్లంపలి సాయిలు, తేలు పెద్దిరాజు, మల్లం నరసింహులు, అన్నెబోయిన నరసింహులు, పాశం చంద్రయ్య, ఏల ప్రవీణ్, ఈగ యాదయ్య, కంకణాల కనకరాజు, కంకణాల నర్సింలు, మల్కని రాజు, ఆర్ఎంపి కనకయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపిల కార్యవర్గం ఎన్నిక

కొండపాక, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః కొండపాక మండల ఆర్ఎంపి, పిఎంపీల కార్యవర్గాన్ని శనివారం నాడు ఎన్నుకున్నారు. మండల పరిధిలోని దుద్దెడ శివారు ఎల్లమ్మ ఆలయం వద్ద కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మిద్దె సెంబయ్య, ఉపాధ్యక్షులుగా నందాల భాస్కర్, కార్యదర్శిగా బుద్ధి నరేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## ఐటిసి భవనం ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్

**ఈ నెల 6 న మంత్రి హరీశ్‌రావుతో ప్రారంభం**

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సతీశ్ కుమార్**



హుస్నాబాద్,సెప్టెంబర్ 2, (మనం న్యూస్)ః హుస్నాబాద్ సమీకృత కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఫిక్స్ చేసినట్లు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కిషన్ నగర్ వద్ద నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐఓసీ) బిల్డింగ్‌ను శనివారం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సందర్శించి ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 న రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా ఐఓసి బిల్డింగ్‌ను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆకుల వెంకన్న, ఎడబోయిన తిరుపతిరెడ్డి, వొడితల ఇంద్రనీల్, వాల నవీన్, ఆయా శాఖల అధికారులు, తదితరులున్నారు.

## తెగించి కొట్లాడుదామా

## బానిసలుగా ఉందామా

**ముదిరాజ్‌లకై చట్ట సభల్లో**

**ప్రాతినిధ్యం కోసం యుద్ధం చేద్దాం**

**జిన్నారం మండల ముదిరాజ్‌లంతా నీలం మధు వెంటే**



పటాన్‌చెరు, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః చట్ట సభల్లో ముదిరాజ్ బిడ్డలకు సరైన ప్రాతినిధ్యం దొరికినపుడే మన భవిష్యత్తు బాగుంటుందని ముదిరాజ్ సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్, సామాజిక వర్గానికి సరైన ప్రాతినిధ్యం కల్పించి ఐదు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలనే డిమాండ్‌తో ముదిరాజ్ సంఘాల నాయకులు శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 65 లక్షల జనాభా కలిగిన రాష్ట్ర భవిష్యత్తును మార్చగల సత్తా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గాన్ని సీఎం కేసీఆర్ విస్మరిస్తూ ఒక్క అసెంబ్లీ సీటును కేటాయించకపోవడాన్ని తప్పుబట్టారు. మన అస్థిత్వాన్ని కాపాడుకోవడానికి బరితెగించి కొట్లాడుదామా లేక బానిసలుగా ఉందామా.. అంటూ తమ జాతి ప్రజలను ప్రశ్నించారు. తమ ఐక్యతను చూసి తట్టుకోలేక కొందరు కావాలనే కుట్రలు చేస్తూ మన వేళ్లతో మన కంటినే పొడవాలని చూస్తున్నారని హెచ్చరించారు. ఈ కుట్రల నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి ముదిరాజ్‌లంతా ఐక్యమై కదిలి రావాలన్నారు. ముదిరాజ్‌లు చట్ట సభల్లో అడుగు పెడితే అంతకుమించిన అభివృద్ధి చెందడంతోపాటు మన భవిష్యత్తు తరాలకు మంచి విద్యతోపాటు ఆర్థికంగా అభ్యున్నతిని సాధించవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్లు సుంకరబోయిన మహేష్, శ్రీనివాస్, జిన్నారం మండల ముదిరాజ్ అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వీర్నాల సత్యనారాయణ, గ్రామాధ్యక్షులు చిరుమణి సురేష్, మస్కూరి వెంకటేష్, శ్రీశైలం భాస్కర్, అశోక్, గణేష్, బిక్షపతి, మదుసూదన్, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# డా.వై.ఎస్.ఆర్.తోనే గౌరవెల్లి ప్రాజెక్టుకు పునాది

**నాడు గౌరవెల్లి ప్రాజెక్టుకు బొమ్మ వెంకన్న కృషి**

**వై.ఎస్.ఆర్.వర్ధంతి వేడుకల్లో మాజీ ఎంపీ పొన్నం**



హుస్నాబాద్,సెప్టెంబర్ 2, (మనం న్యూస్)ఃదివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.ఆర్.తోనే గౌరవెల్లి ప్రాజెక్టుకు పునాది పడిందని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో డా.వై.ఎస్.ఆర్. వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ఏర్పాటు చేసారు. ఈ వేడుకకు కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు చిరస్మరణీయంగా నిలిచే విధంగా గౌరవెల్లి ప్రాజెక్టును ఆయన తీసుకువచ్చారని కొనియడారు. బస్సుయాత్ర, పాదయాత్ర చేసినపుడు ఈ ప్రాంత ప్రజల సమస్యలను తెలుసుకొని ఈ ప్రాంత అభివృద్ధికి ఎన్నో నిధులను కేటాయించిన మహనీయుడు డా.వై.ఎస్.ఆర్ అని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కోసం మాజీ శాసనసభ్యుడు బొమ్మ వెంకటేశ్వర్లు (వెంకన్న) ఎనలేని కృషి చేసారని ఆయన గుర్తు చేసారు. గౌరవెల్లి ప్రాజెక్టు పనులు కాంగ్రెస్ హయంలోనే 80 శాతం పూర్తి అయ్యాయి



అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు పరిచిన మహానేత రాజశేఖర్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ, 108 అంబులెన్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ పథకాలను ప్రజలకు అందజేసి చారిత్రాత్మక నిర్ణయాలను తీసుకున్న మహానేత వై.ఎస్.ఆర్. అని ఆయన తెలిపారు. ఆనంతరం మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనేత డా.వై.ఎస్.ఆర్ అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగిందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్నారు. రూ.185 లకే తొమ్మిది రకాల రేషన్ వస్తువులను అందజేసి పేదలను అదుకున్నారని ఆయన గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య, బీసీ సెల్ పోతుగంటి బాలయ్య, ఎస్టీ సెల్ జిల్లా మాజీ కన్వీనర్ వెన్న రాజు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత, నాయకులు కర్ర రవీందర్‌రెడ్డి, కల్లపల్లి కావ్య, బండి కుమారస్వామి, గుగులోతు రాంబాబు, వడ్డేపల్లి వెంకటరమణ, అయిత శ్రీధర్, సంగ కుమార్, విద్యాసాగర్, బూరుగు సతీశ్, తదితరులున్నారు.



## 25 ఏళ్లుగా బీజేపి పార్టీకి సేవ చేస్తున్నా

**-జనగామ టికెట్‌ను కేటాయించి అవకాశం ఇవ్వండి**

**-కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి**

**వినతిపత్రం అందించిన బూరుగు సురేష్**

చేర్యాల, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ తనకే ఇవ్వాలని బీజేపి పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. గత 25 సంవత్సరాలుగా చేర్యాల ప్రాంతం నుండి జనగామ నియోజకవర్గ ప్రజల పక్షాన బీజేపి పార్టీకి ఎంతో సేవ చేశానని, విద్యార్థి పరిషత్ ఏబివిపి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా బీజేవైయం, అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, జనగామ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్‌గా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రస్తుతం బీజేపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నానన్నారు. జనగామ నియోజకవర్గానికి సంబంధించిన సిద్దిపేట జిల్లాలోని చేర్యాల, చేర్యాల రూరల్, మద్దూరు, కొమురవెలిల దూల్మిట్ట మండలాల్లో బీజేపి పార్టీ బలోపేతానికి, స్థానిక ఎమ్మెల్యే చేసిన భూ కబ్జాలను బయటపెట్టినందుకు ఎన్నోసార్లు జైలుకు సైతం వెళ్లడం జరిగిందన్నారు. అహర్నిశలు పార్టీ గురించి పని చేసే తనకు ఈ అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి అవకాశం కల్పిస్తానని, నియోజకవర్గంలో పని చేయాలని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించినట్లు తెలిపారు.

## త్వరలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-వైఎస్ఆర్, ముత్యంరెడ్డిల సేవలు మరువలేనివి**

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం**



మిరుదొడ్డి, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మిరుదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చెరుకు ముత్యంరెడ్డిల వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివగంత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి, దివంగత ఎమ్మెల్యే ముత్యంరెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. దివంగత ఎమ్మెల్యే చెరుకు ముత్యంరెడ్డి దుబ్బాక నియోజకవర్గ ప్రజల కోసం రోడ్ల నిర్మాణాలు, ప్రజలకు సంక్షేమ పథకాలు ఇలా ఎన్నో పథకాలు ప్రవేశెట్టి దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి తప్పితే ఇప్పటికీ ఏ నాయకుడు అభివృద్ధి చేయలేదన్నారు. వైఎస్ఆర్ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్‌లు, ఉచిత విద్యుత్‌లు, ప్రజలకు ఉపయోగపడేలా ఎన్నో సంక్షేమ అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడున్న బీజేపి, బిఆర్ఎస్ పార్టీలు కేవలం వారి పబ్బం గడుపుకోవడం కోసమే రాజకీయ కాలయాపన చేస్తూ కమీషన్‌ల కోసం కక్కుర్తి పడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు ఒకసారి ఆలోచించి రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి ముత్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూమా గౌడ్, మహేష్, ప్రభాస్, వెంకట్ గౌడ్, యాదా గౌడ్, మహేష్, పర్శరాములు, కనకరాజు, రత్నారెడ్డి, కొండల్‌రెడ్డి, కనకయ్య, కన్నారెడ్డి, సామిల్, ఎల్లేష్; కర్ణాకర్, బిక్షపతితోపాటు తదితరులు ఉన్నారు.

# సామాజిక తెలంగాణే లక్ష్యం




## కేసీఆర్ కుటుంబ పాలన అంతం చేద్దాం

### జేఏసి ఛైర్మన్ రాములు నాయక్

సిద్దిపేట, సెప్టెంబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః ఎంతోమంది అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ నేడు ఒక కుటుంబం చేతిలో బంధీ అయిందని, సామాజిక తెలంగాణే లక్ష్యంగా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు అమరవీరుల ఆశయాల జేఏసి ప్రణాళిక అమలు కమిటీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. ఒకనాడు ఇబ్బంది పడి కొట్లాడి సాధించుకున్న ఆంధ్రోళ్ల పెత్తనం కంటే నేడు కేసీఆర్ కుటుంబ పెత్తనం ఎక్కువైందని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం రాజీలేని పోరాటాలు చేస్తే కేసీఆర్ కుటుంబం ఒక్కటే బాగుపడుతుందన్నారు. అమరుల ఆశయాల సాధన కోసం తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా నేడు సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, జేఏసి జిల్లా కన్వీనర్ మీసం నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జేఏసి ఛైర్మన్ మృత్యుంజయంతో కలిసి రాములు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి సంపాదనంతా దోచుకుంటున్న కేసీఆర్ కుటుంబాన్ని తరిమి సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. నాడు తెలంగాణ కోసం ఎంతో మంది అమరులు చనిపోయారని, వేలాది మంది కళాకారులు కాళ్లకు గజ్జె కట్టి ఆడారని, ఎంతో మంది ఉద్యమకారులు ఆర్థికంగా నష్టపోయి యవ్వనాన్ని దారపోసారని, నేడు వారెవ్వరినీ పట్టించుకోకుండ కొంతమందికి తూతూ మంత్రంగా వారి భజనపరులను అందలమెక్కిస్తూ మిగిలిన వారికి అన్యాయం చేస్తున్న కేసీఆర్ సర్కార్ ఓటమే తమ అంతిమ లక్ష్యమన్నారు. నాడు ఆత్మహత్య పేరుతో డ్రామాలాడిన కొంతమంది పెద్ద నేతలు కోట్ల రూపాయలకు అధిపతులయ్యారన్నారు. ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతూ భయపెడుతున్నారని, ఈ కేసులకు ఏనాడూ వెరువబోమన్నారు. సిద్దిపేట జిల్లా మామ, అల్లుళ్లకు దొరికినంత దోచుకునే అడ్డాగా మారిందని, వీరిని గద్దె దించడమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు తెలంగాణ ఉమ్మడి జిల్లాలన్నింటిలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు మెట్టు సూర్యప్రకాష్, తులాజారెడ్డి, ప్రభాకర్, రియాజ్, ప్రపుల్ రాంరెడ్డి, అన్నల్‌దాస్ వేణు, పద్మ, మీసం మహేందర్, పర్శరాములు, ఉడుత జయంత్, బత్తిని గణేష్, జగన్, కుమార స్వామి, నాగరాజు, ఎల్లయ్య, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కొల్లూరు గ్రామస్తులకే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

### కౌన్సిలర్ మయూరి రాజు



రామచంద్రాపురం, సెప్టెంబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్రామ స్థానికులకే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్, రామ్‌సింగ్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు , కార్యకర్తలు, మహిళలు ఆందోళన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ కొల్లూరు గ్రామ పెద్దలకు ఇచ్చిన ప్రకారం పొలాలు, భూములు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేర్ల మీద పట్టాలు చేసి ఇచ్చారన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించారని, 1400 మందికి పట్టాలిస్తామని మంత్రి హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి స్థానికులకే ఇవ్వాలని పదిసార్లు సమావేశాలు ఏర్పాటు చేసుకొని నేడు స్థానికులకు కాకుండా చుట్టుపక్కన ఉన్న రాజేంద్రనగర్, ఓల్డ్ సిటీ ప్రజలకు ఇవ్వడం అన్యాయమని, కాంగ్రెస్ పార్టీ తరుపున తాము అడుగుదామని వెళ్తే హౌజ్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారన్నారు. ఈ కార్య్రమంలో కొల్లూరు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు గౌడ్, రెడ్డి సరిత శ్రీనివాస్‌రెడ్డి, మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ పావని, సీనియర్ నాయకులు నవారి శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయినాథ్‌రెడ్డి, చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి, వాయిద్ బయా తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు 2, 3 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న నూతన ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్ అన్నారు. శనివారం రోజున స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదు – అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన వారంతా విధిగా భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు మేరకు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఓటును తొలగించుకోవడానికి, మార్పులు చేర్పులకై స్థానిక బిఎల్‌ఓలను సంప్రదించి మార్పులు చేర్పులు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 18 ఏండ్లు నిండిన వారంతా తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, ఎంఆర్ఓ, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేతలకు కాంగ్రెస్ నాయకుల నివాళులు



దౌల్తాబాద్, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్థంతి, దుబ్బాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ముత్యంరెడ్డి 4వ వర్థంతి సందర్భంగా శివాజీ చైరస్తాలో వైఎస్ఆర్, ముత్యంరెడ్డిల చిత్రపటానికి పూలమాలలు వేసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల రాములు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ఇప్పటి వరకు ఏ ఒక్క అభివృద్ధి కూడా జరగలేదన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ముత్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి మద్ధతుగా జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తామన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ముత్యంరెడ్డి ఆత్మ గౌరవ యాత్ర ద్వారా గ్రామాల్లో శ్రీనివాస్‌రెడ్డి పర్యటిస్తూ ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, మాజీ సర్పంచ్ భద్రయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు, మాజీ ఎంపిటిసి ఎర్రయ్య, మాజీ ఎంపిటిసి మద్దెల స్వామి, సత్తయ్య, మహేష్, స్వామి, డాకొల్ల ఆంజనేయులు, మల్లారెడ్డి, స్వామి, యాదవరెడ్డి, శ్రీను, ప్రసాద్, యాదగిరితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఆర్ యువసేనలో భారీగా చేరికలు

### జై ఎన్ఎంఆర్ నినాదాలతో దద్దరిల్లిన సభ





పటాన్‌చెరు, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామానికి చెందిన యువకులు ఎన్ఎంఆర్ యువసేనలో పెద్ద ఎత్తున చేరడంతో వారికి కండువా కప్పి యువసేనలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారంతా కలిసి నీలం మధు ముదిరాజ్ వెంటే ఉంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ ఎన్నికల్లో బిసి సబ్బండ వర్గాలకు చెందిన నీలం మధు ముదిరాజ్‌ను ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపుతామన్నారు. నియోజకవర్గమంతా నీలం మధుకు పూర్తి స్థాయిలో మద్ధతు తెలుపుతున్నారని తెలిపారు. ఎన్ఎంఆర్ యువసేన కార్యకర్తలు, బిసి వర్గాలు అందరూ తన వెంటే ఉంటామని మద్ధతు తెలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మన్నె గంగయ్య, రుకమ్మయ్య, పి. విగ్నేష్, బాల్‌రాజ్, లక్ష్మీనారాయణ, రాములు, జి. మల్లేష్, లక్ష్మణ్, సతీష్, ల్మణ్, నిరంజన్, భాస్కర్, బలరాం, ముత్యాలు, గణేష్, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నడుస్తూ చెత్త ఏరుదాం

### -నిరంతరంగా కొనసాగుతున్న వార్డుల పర్యటన
### -గాడిచెర్లపల్లిలో చెత్త ఏరిన పాలకవర్గం

సిద్దిపేట, సెప్టెంబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః తడి, పొడి, హానికర చెత్త వేరు చేయడంతోపాటు ఇంటి ముందుకు వచ్చే మున్సిపల్ వాహనాలకు సంబంధిత రోజులలో చెత్తను ఇచ్చే కార్యక్రమంలో యావత్ సిద్దిపేట పూర్తి స్థాయి అవగాహనతో ఉందని మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజనర్సు, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్‌లు అన్నారు. బిస్కట్ ప్యాకెట్ల కవర్లు, చిప్స్ ప్యాకెట్లు, సోంపు ప్యాకెట్ల కవర్లు మాత్రమే అవగాహన లేకపోవడం మూలంగా ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని, వీటిని కూడా రోడ్డుపై వేయకుండా





ఇంటి ముందుకు వచ్చే మున్సిపల్ వాహనాలకే ఇవ్వాలని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు రాష్ట్ర మంత్రి హరీష్‌రావు సూచనల మేరకు వినూత్నంగా నిర్వహిస్తున్న నడుస్తూ చెత్త ఏరివేద్దాం కార్యక్రమం ఇప్పటికే సిద్దిపేట పట్టణంలోని 43 వార్డుల్లో పూర్తయింది. అయినప్పటికీ ప్రజలు పూర్తి స్థాయి అవగాహన పెంచుకోవడంతోపాటు ఎక్కడ ఏ చిన్న ప్లాస్టిక్ కవర్ కూడా కనిపించకుండా ఉండేంత వరకు కార్యక్రమాన్ని నిర్వహించాలన్న రాష్ట్ర మంత్రి హరీష్‌రావు సూచనలతో పట్టణంలో మలివిడత నడుస్తూ చెత్త ఏరివేద్దాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శనివారంనాడు పట్టణంలోని 15వ వార్డు గాడిచెర్లపల్లిలో స్థానిక కౌన్సిలర్ పాతూరి సులోచన శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది, స్థానికులు కలిసి గాడిచెర్లపల్లిలోని ఎస్సీ కాలనీ, హనుమాన్ దేవాలయ పరిసరాలు, పాఠశాల పరిసరాలలో ప్లాస్టిక్ కవర్లను ఏరివేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



గాడిచెర్లపల్లిలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్లాస్టిక్ వాడకం, కలిగే ఇబ్బందులపై పూర్తి స్థాయి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజనర్సు మాట్లాడుతూ గతంలో గాడిచెర్లపల్లి ఉత్తమ గ్రామంగా అవార్డు పొందిందని, నేడు పట్టణంలో విలీనమైనప్పటికీ అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి ఇంటి ముందుకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. చిన్నచిన్న ప్లాస్టిక్ కవర్లు మినహా గాడిచెర్లపల్లి పరిశుభ్రంగా ఉందని, రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఇంటి పరిసరాలతోపాటు గాడిచెర్లపల్లి మొత్తంగా పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు, మాజీ కౌన్సిలర్ గురజాడ శ్రీనివాస్, మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది పాల్గొన్నారు.

---

## అమరవీరుల స్మృతియాదికై 'మేరీ మట్టి మేరా దేశ్'

### మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్

గుమ్మడిదల, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరుక మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో బీజేపి రాష్ట్ర నాయకులు టి. నందీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత వాటిక నిర్మించడానికి దేశంలోని ప్రతి గ్రామం నుండి మట్టి సేకరణకు ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు బీజేపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశాల మేరకు పటాన్‌చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మండలంలో బొంతపల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర నాయకులు టి. నందీశ్వర్ గౌడ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములయ్యేందుకు గాను 15 రోజుల వరకు మండల స్థాయిలో ప్రతి గ్రామంలోని మట్టిని గాని, బియ్యపు గింజలను గాని సేకరిస్తూ దేశ ప్రజల ఐక్యతను చాటి చెప్పే విధంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి నియోజకవర్గ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, మండల అద్యక్షులు చింతల యాదగిరి, బీజేపి సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, రాజిరెడ్డి,





యువమోర్చ అధ్యక్షులు అంజిరెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు బూత్ అధ్యక్షులు, మండల పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుద్ధం వంటిది

### -18 ఏండ్లు నిండిన వారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి
### -జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్

మిరుదొడ్డి, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః ఓటు వజ్రాయుధంలాంటిదని అడిషనల్ గరిమా అగ్రవాల్ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల గ్రామంలో ఓటరు నమోదు ప్రక్రియ ప్రత్యేక కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. ప్రజలు ఓటరు లిస్టులో తమ పేరు ఉందో లేదో చూసుకొని ఏమైనా తప్పొప్పులుంటే బిఎల్‌ఓలకు సరైన పత్రాలు అందజేసి సరి చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంపై రెవెన్యూ అధికారులు, అంగన్‌వాడి టీచర్లు ప్రజలకు అవగాహన కల్పిస్తూ 18 సంవత్సరాలు నిండిన వారి పేర్లు నమోదు చేయాలని సూచించారు. అంతకుముందు మండల వైస్ ఎంపిపి పోలీస్ రాజులు, సర్పంచ్ కిష్టయ్య,కో ఆప్షన్ మెంబర్ హైమద్, ఉప సర్పంచ్ దిలీప్‌రెడ్డిలు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గోవర్ధన్, ఎంపిడిఓ రాజిరెడ్డి, ఎంపిఓ జహీర్‌తోపాటు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.



## మహా నేతల సేవలు ఎనలేనివి

### వైఎస్ఆర్, ముత్యంరెడ్డిలకు కాంగ్రెస్ శ్రేణుల నివాళులు



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ఒంటి చేత్తో అభివృద్ధి చేసిన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, దుబ్బాక నియోజకవర్గంలో తిరుగులేని నేతగా, మంత్రిగా నాటి రాష్ట్ర మంత్రిగా విధులు నిర్వహించిన రైతు నాయకుడు, ప్రజా నేత ముత్యంరెడ్డి అని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కొంగరి రవి పేర్కొన్నారు. శనివారం దివంగత నేత వైఎస్ఆర్ 14వ వర్ధంతి సందర్భంగా, దివంగత మంత్రి ముత్యంరెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు దుబ్బాక పట్టణంలో పూలమాలలు వేసి కాంగ్రెస్ శ్రేణులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ హయాంలో వైఎస్ఆర్ ప్రజల కోసం, రైతుల కోసం, విద్యార్థుల కోసం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా నాయకుడిగా నిలిచాడని కొనియాడారు. అంతేకాకుండా దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యేగా, ప్రతిపక్షాలకు చెమటలు పట్టించే ప్రజా నాయకుడిగా నిత్యం రైతుల హితం కోరే నాయకుడిగా చెరుకు ముత్యంరెడ్డి దుబ్బాక నియోజకవర్గ రైతాంగానికి, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని వారు కొనియాడారు. పేదల పక్షపాతిగా, సామాన్య ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకువచ్చేందుకు నిరంతరం కృషి చేసిన మహనీయులని, వారు నేడు మనమధ్య లేక పోవడం చాలా బాధాకరమన్నారు. అనంతరం దుబ్బాక వంద పడకల ఆసుపత్రిలో పేషెంట్‌లకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ జనరల్ సెక్రటరీ మంద శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ ఆకుల భరత్, మండల ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, శ్రీరాం నరేందర్, ఊషయ్యగారి రాజిరెడ్డి, రాంరెడ్డి, బాస మధు, రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇస్తారిగల్ల మల్లేశం, తోట్ల చంద్రం, కర్ణంపల్లి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ అధినేత జన్మదిన వేడుకలు



దౌల్తాబాద్, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః జనసేన పార్టీ అధినేన కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను దౌల్తాబాద్ మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు హరీష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో పవన్‌కల్యాణ్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందాపూర్, రామారం జనసేన పార్టీ అధ్యక్షులు నవీన్, శ్రీకాంత్, కార్యకర్తలు మధు, రాజు, శివ పాల్గొన్నారు.

# ఘనంగా జనసేనాని జన్మదిన వేడుకలు

### జనసేన పార్టీ సిద్దిపేట నియోజకవర్గ కో ఆర్డినేటర్ దాసరి పవన్

సిద్దిపేట, సెప్టెంబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ దాసరి పవన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా స్థానిక వెంకటేశ్వర దేవాలయంలో పూజలు నిర్వహించి మహాత్మాగాంధీ, డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి పలూమాలలు వేసిన అనంతరం మసీదు, దర్గాల్లో ప్రత్యేక ప్రార్ధనాలు నిర్వహించారు. అనంతరం అభయజ్యోతి మానసిక దివ్యాంగుల కేంద్రంలో కేకు కటింగ్ చేసి పండ్ల పంపిణీ అనంతరం మహిళలకు చీరల పంపిణీ, ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పవన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని, తెలంగాణలో అభ్యర్థులను నిలిపి పోటీ చేస్తుందని పవన్ కల్యాణ్ ప్రకటించడం చాలా సంతోషకరమన్నారు. అభ్యర్థులను నిలిపిన చోట వారి విజయానికి కృషి చేయాలని జనసేన పార్టీని గ్రామ గ్రామాన గడప గడపకు తీసుకువెళ్లి పవన్



కళ్యాణ్ ఆలోచనా విధానాలు, పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు వివరించి జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించడం జరిగిందన్నారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బండిపల్లి కృష్ణాగౌడ్, షాదుల్లా, బాలు, పెండెం హరీష్, నరేష్, పర్శరాములు, జగదీష్, పల్లె వెంకట్, శ్రీకాంత్, జగదీష్, సురేష్, భరత్, భాస్కర్, శివ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.






## యోగా సాధనతో చక్కటి భవిష్యత్తు

### జెడ్పి చైర్‌పర్సన్ రోజాశర్మ



సిద్దిపేట, సెప్టెంబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః విద్యార్థులతోపాటు పెద్దలు నిత్యం యోగ సాధన చేయడం ద్వారా భవిష్యత్తులో చక్కటి ఆరోగ్యాన్ని పొందవచ్చని జెడ్పి చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల ముగింపు ఉత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యం నుండే యోగా సాధనలో ఉండే వారికి చక్కటి భవిష్యత్తు ఉంటుందన్నారు. సిద్దిపేట జిల్లాలోని పాఠశాలలో యోగ విద్యను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, యోగ సాధన ద్వారా క్రీడల్లో, విద్యలో అత్యంత చురుగ్గా రాణించవచ్చన్నారు. యోగ ద్వారా శ్రద్ధ, ఆసక్తి, ఏకాగ్రత వంటివి పెరుగుతాయన్నారు. యోగాను కేంద్ర ప్రభుత్వం క్రీడల్లో అంశంగా చేర్చిందని, దీని ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సైతం సులభంగా పొందే అవకాశం ఉంటుందన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడానికి అన్ని వర్గాల వారు సహకరించాలని పిలుపునిచ్చారు. బాల్యంలోనే యోగ సాధన ప్రారంభించి జాతీయ స్థాయికి ఎదిగిన తోట సతీష్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు యోగాను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి విక్రంరెడ్డి, వాసవి క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు చింత ప్రసాద్, పిఈటిల సంఘం ప్రధాన కార్యదర్శి హరికిషన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల గుండెల్లో నిలిచిపోయిన నేత వైఎస్ఆర్

### జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షులు నర్సింహారెడ్డి

పటాన్‌చెరు, సెప్టెంబర్ 02, మనం న్యూస్ః పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొల్కూరి నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఒంటి చేత్తో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదే అన్నారు. సీఎంగా అధికారం చేపట్టాక వారు తెచ్చిన పథకాల్లో రైతన్నలకు లక్ష రూపాయల రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్, రైతులకు సబ్సిడీపైవిత్తనాలు, ఎరువులు, ట్రాక్టర్లు, పనిముట్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ 104, 108 వంటి సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు.

-ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో.. పటాన్‌చెరులో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ సోహెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిఎస్సీ నోటిఫికేషన్ 25 వేల ఉద్యోగాలకై నోటిఫికేషన్‌లు ప్రకటన చేయాలని పటాన్‌చెరు పట్టణంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ నుండి బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి డిఎస్సీ అభ్యర్థుల కోసం దీక్ష చేపట్టారు. ప్రభుత్వం వెంటనే డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ సంగారెడ్డి జిలా ఐఎన్‌టియుసి అధ్యక్షులు కోల్కూరి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు యువరాజ్, కుంచళ కిషన్, రహమాన్, నాగిరెడ్డి, ఎన్ఎస్‌యుఐ నాయకులు సాయివర్మ, ఉపేందర్ యాదవ్, జాదవ్, జుబేర్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

